క్లుప్తంగా

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక


గుత్తిందీవి శ్రీనివాస్


పంతం రామ్మూర్తినాయుడు

యలమంచిలి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) యలమంచిలి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల శాఖ ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్ తెలిపారు. యలమంచిలిలో జరిగిన సంఘ సమావేశానికి ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో 19 మంది ఆఫీస్ బేరర్లను, 40 మంది కార్యవర్గ సభ్యులను, 11 మంది జిల్లా కౌన్సిలర్లను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. సమావేశానికి సంఘ ప్రస్తుత అధ్యక్షుడు ఈద దైవ వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ముందుగా గతేడాది కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తినాయుడు, ఆర్థిక నివేదికను కోశాధికారి గుత్తిందీవి శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా సభ్యులు చర్చించి ఆమోదించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బి గోపిమూర్తి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఎస్ విజయ రామరాజు, ఎకెవి రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి


వరలక్ష్మి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ మోపిదేవి, ప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి

నరసాపురం: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యమని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ అన్నారు. పట్టణంలోని మొగల్తూరు రోడ్డులో కొత్త భవనంలో అధునాతన వసతులతో నిర్మించిన వరలక్ష్మి ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన చికిత్సలు అందించడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. ప్రైవేట్‌ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా సేవా దృక్పథంతో సేవలు కొనసాగించాలని చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ వరలక్ష్మి ఆసుపత్రి అధినేత డాక్టర్ నాయకర్ రెండు దశాబ్దాల కాలంగా తీరప్రాంత వాసులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే సీహెచ్ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ట్రై మోటార్ సైకిళ్ల అందజేత


వికలాంగులకు ట్రై మోటార్ సైకిల్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ కర్రి వెంకట్ నారాయణ రెడ్డి

పెనుమంట్ర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ముగ్గురు వికలాంగులకు గురుకులంలో మూడు లక్షల అరవై వేల విలువైన త్రీ వీలర్ మోటార్ సైకిల్ ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి, పెనుగొండ ఏఎంసి చైర్‌పర్సన్ వెంకటరమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పర్యావరణ పర్యావరణ పరిశుభ్రతను పాటిస్తూ గ్రామ సర్పంచులు ప్రజల్లో చైతన్య తీసుకురావాలని గ్రామాలు సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.పద్మజ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కిరణ , అనిత ప్రవీణ్ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గూడూరు దేవేంద్రుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రా రవికుమార్ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్రి అనురాధ పాల్గొన్నారు.

చాంబర్ కళాశాలలో వైద్య పరీక్షలు

పాలకొల్లు అర్బన్: మానవ సేవే మాధవ సేవన్న వివేకానందుని మాటలను స్ఫూర్తిగా తీసుకుని తమ కళాశాల విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు అత్యంత విలువైన రక్తదానం చేయడం అభినందనీయమని చాంబర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కారుమూరి వెంకట నరసింహారావు అన్నారు. గురువారం కళాశాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలకొల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత, నేత్ర పరీక్షలు నిర్వహించారు. 78 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కారుమూరి వెంకట నరసింహారావును కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, లయన్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కలిదిండి రామరాజు, ప్రిన్సిపాల్ డా.డి వెంకటేశ్వరరావు, అకాడమిక్ అడ్వైజర్ ఏబీఎస్ మూర్తి, నందుల సీతారామారావు, కోశాధికారి జల్లూరి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా

- 42,077 మంది రోగులకు సేవలు
- 84,862 ఈసీజీ, బ్లడ్, కంటి పరీక్షలు


జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులు అందజేస్తున్న సిబ్బంది (ఫైల్)

నరసాపురం రూరల్: అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దే ఉంటూ వైద్యం చేయించుకోవడానికి దిక్కుతోచని స్థితిలోఉన్న రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కొండంత అండగా నిలిచింది. అర్హులైన అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికీ జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌క్యాంపులు, గృహ సర్వేలు, వైద్య సహాయం, సహకారం నరసాపురం నియోజకవర్గంలో విజయవంతమయ్యాయి. సెప్టెంబరు 30న ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారు. వలంటీర్లు, వైద్య సిబ్బంది నరసాపురం పట్టణం, మొగల్తూరు, నరసాపురం మండలాల్లో క్యాంపునకు 15 రోజుల ముందు నుంచి ఇంటింటికీ తిరిగి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకుని జాబితాలను సిద్ధం చేశారు. రోగులకు చిన్న సమస్య నుంచి పెద్ద ఇబ్బంది వరకూ అవసరమైన పూర్తి వైద్యాన్ని ఈ శిబిరాల ద్వారా అందించడంతో అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పై మరింత నమ్మకం ఏర్పడింది.

సేవలు ఇలా

వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో అవసరమైన శస్త్ర చికిత్సలను కూడా జగన్నసురక్ష ద్వారా జరిపిస్తున్నా రు. సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 30 వరకూ జరిగిన ఈ శిబిరాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో పటిష్టంగా సేవలందించారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె, ఆర్థో, పిడియాట్రిక్, కంటి రోగులను కూడా ప్రత్యేక వైద్యులు పరిశీలించి కావాల్సిన మందులను పంపిణీ చేశారు.

42,077 మందికి సేవలు

నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల్లో 30 రోజులపాటు నిర్వహించిన వైద్య శిబిరాల్లో 42,077 మందికి వివిధ రకాలకు చెందిన 84,862 రకాల పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. నరసాపురం నియోజవర్గంలోని నరసాపురం, మొగల్తూరు మండలాలతోపాటు నరసాపురం పట్టణం లోనూ మొత్తంగా ఈసీజీ-1,826, ల్యాబ్ టెస్టులు- 77,865, ఆపరేషన్లకోసం రిఫరల్ చేసినవి-260, కంటి వెలుగు ఆపరేషన్లు-3,671, లెప్రసీ సంబంధిత కేసులు-40, టీబీ పరీక్షలు-1,200. వెరసి మొత్తం- 84,862 సేవలను అందించారు.

ప్రాంతం	వైద్య శిబిరాలకు హాజరైన వారు
నరసాపురం పట్టణం	9,087
నరసాపురం మండలం	18,779
మొగల్తూరు మండలం	14,211
మొత్తం	42,077

మెరుగైన వైద్యం అందించాం



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించగలిగాం. మందులను ప్రభుత్వం సరఫరా చేయగా రోగులకు అందించాం.ప్రత్యేక వైద్యం అవసరమైన రోగులను వారు కోరుకున్న ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులకు సిఫార్సు చేశాం. ఇంత మంది రోగులకు సేవలందించడం ఒక వైద్యునిగా సంతృప్తినిచ్చింది.

– చిరంజీవి, తూర్పుతాళ్లు పీహెచ్‌సీ వైద్యుడు

డాక్టర్లే మా ఊరు వచ్చారు



ఇంత వరకూ డాక్టర్ ఎక్కడ ఉంటే అక్కడు వెళ్లి వైద్యం చేయించుకునేవాళ్లం. కానీ ప్రస్తుతం ప్రజల వద్దకే డాక్టర్లను పంపించి వైద్య సేవలందించిన తీరు బాగుంది. చిన్న రోగమైనా.. పెద్ద రోగమైనా పెద్ద డాక్టర్లను కూడా రప్పించి వైద్యం అందించారు. నాకు కాళ్ల నొప్పులు ఉంటే ఉంటే మందులు ఇచ్చారు. మా ఊళ్లో చాలామందికి డాక్టర్లు పరీక్షలు చేసి మందులిచ్చారు.

– ఉల్లవపర్తి లూధియా, లక్ష్మణేశ్వరం

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల పరిశీలన


లంకలకోడేరులో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డి.ఉమామహేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తక్షణం పూర్తి చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు అప్పగించాలని జిల్లా వైద్యాధికారి డి.ఉమామహేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని లంకలకోడేరులో రూ.1.50 కోట్లతో నిర్మించిన నూతన భవనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఎలక్ట్రిఫికేషన్, ఇతర పనులు ఏమైనా చేయాల్సి వస్తే పూర్తి చేయాలని కోరారు. నూతన భవనంలో ఆపరేషన్ థియేటర్, వైద్యుల గదులు, ల్యాబ్, బాలింతల విశ్రాంతి గదులు, రక్త పరీక్షలు, సిబ్బంది గదులు, రోగులు విశ్రాంతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి విధులను నూతన భవనంలోకి మార్చాల్సి ఉందన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్, ఆర్అండ్‌బీ డీఈ బి వెంకటరమణ, ఏఈ మూర్తి, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, కాంట్రాక్టర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జగన్‌తోనే సామాజిక సాధికారిత సాధ్యం


పోడూరు: గాళ్లగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు కుంచలపల్లి విన్‌స్టన్‌బాబు


పాలకొల్లు అర్బన్: 13వ నెంబర్ సచివాలయం వద్ద మహిళలతో వైఎస్సార్‌సీపీ నాయకులు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతోనే రాష్ట్రంలో సామాజిక సాధికారిత సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు కుంచలపల్లి విన్‌స్టన్‌బాబు అన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు గురువారం ఆయన వేడంగి శివారు గాళ్లగుంటలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా విన్‌స్టన్‌బాబు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన్న నాలుగున్నరేళ్లలో దళితులు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దేశంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్న ఏకై క ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ కి అఖండ మెజార్టీని ఇవ్వాలనీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ నెల 8న పాలకొల్లు నియోజకవర్గంలో పూలపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభమై గాంధీ బొమ్మల వరకు కొనసాగుతుందనీ, గాంధీబొమ్మల సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందని, యువత, మహిళలు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని విన్‌స్టన్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు దేవ రాజేష్‌కుమార్, గ్రామకమిటీ అధ్యక్షుడు పెందుర్తి చరణ్‌కుమార్, వేడంగిపాలెం సొసైటీ డైరెక్టర్ ఆకుమర్తి సుగుణరావు, పార్టీ నాయకులు కాటిక వెంకటరత్నం, పాలమూరి రాజమోహన్, కోట చిట్టి బాబు, రావి నర్సింహస్వామి, ఉందుర్తి రవి, పవన్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో ఈ నెల 8న నిర్వహించే సామాజిక సాధికారిక బస్సు యాత్రలో మహిళలు, యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు కోరారు. పట్టణంలోని 13వ సచివాలయంలో గురువారం 28, 29 వార్డులకు సంబంధించి వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్తలు, మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గాంధీబొమ్మల సెంటర్‌లో సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పూలపల్లి సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని ఆయా వర్గాల మంత్రులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. సమావేశంలో 29వ వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, 2వ వార్డు ఇన్‌చార్జ్ ఇజ్జాడ చినబాబు, పార్టీ నాయకులు కెల్లా పెద్దిరాజు, సీఆర్పీ లక్ష్మి, మణి పాల్గొన్నారు.

పేదల వైద్యానికి పెద్దపీట


తూర్పుపాలెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


మునమర్రులో ఇంటి పట్టాలు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో పేదల వైద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. గురువారం తూర్పుపాలెంలో ఆచంట ముత్యాలమ్మ చెరుకు చెందిన సత్యవాడ సుమాంజలి, ఆచంట రావిలంకకు చెందిన అడ్డాల అనంత లక్ష్మికి, ఆచంటకు చెందిన చిలుకూరి వెంకట సత్యనారాయణ, రాఘవ వెంకటేశ్వరరావులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలో రాగానే ఆరోగ్యశ్రీని పటిష్ట పరిచి అమలు చేస్తున్నారన్నారు. దీంతో పాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని జబ్బులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీ నిరంతర ప్రక్రియ

అర్హులైన ప్రతీ పేదవాడి సొంతింటి కల నేరవేర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుగొండ మండలం మునమర్రులో అర్హులైన 18 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. వర్గాలకు అతీతం పారదర్శకంగా సంక్షేమలు పథకాలు అమలు చేస్తున్న ఏకైక నేత సీఎం జగన్ అన్నారు. సంక్షేమ పథకాలు మరింత అమలుకు సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట వెంకట సత్య నాగరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు పెచ్చెట్టి లలిత, బొబ్బిలి సత్తులు, అడ్డగర్ల మెహర్‌దాసు, దంపనబోయిన బాబూరావు, మామిడాల వెంకటేశ్వరరావు, ధర్నాల సూర్యారావు, వరికూటి దుర్గారావు, అడ్డగర్ల సత్యనారాయణలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

వడలిలో గ్యాస్ ప్రమాదంలో పెంకిటిల్లు దగ్ధమైన సంఘటనలో నిరాశ్రయులైన కాసాని ఆంజనేయులు, కాసాని వెంకట్రావు, కాసాని రాఘవులు, రాజుల పూడి వీర వెంకట సత్యనారాయణలను మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు గురువారం పరామర్శించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి గణేష్, చిటికెన దుర్గా భవానీ ప్రసాద్, బండారు ప్రసాద్, మద్దు శ్రీనివాసరావు, దంపనబోయిన బాబూరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పెనుగొండలో అనారోగ్యంతో కిడ్నీ శస్త్ర చికిత్స చేయించుకున్న వైఎస్సార్ సీపీ నాయకుడు చెవ్వేటి రాజును గురువారం రాత్రి పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి(బాబీ రెడ్డి), పోడూరి రామయ్య, పలివెల శ్రీనివాస్, దంపనబోయిన బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలోని మార్టేరు నెగ్గపూడి వెలగలేరు ఆలమూరు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాల సభ్యులను గురువారం మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు శ్రీరంగనాథరాజు ఆయా కుటుంబ సభ్యుల నివాస గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మార్టేరు గ్రామ ప్రముఖుడు నార్కెడి మిల్లి శేషావతారం సతీమణి రాధిక ఎగ్గపూడి గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కడలి ఆంజనేయులు వెలగలేరులో మాజీ సర్పంచ్ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి ఆలమూరులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మేడపాటి వెంకట సత్యనారాయణ రెడ్డి మృతి చెందారు ఈ సందర్భంగా వారి స్వగృహాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలి


రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ ఈదా అనిలకుమారి


పెనుగొండలో జీపీఎస్ పరికరాల ఏర్పాటు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి స్పందన

నరసాపురం రూరల్: వరి పంటలో గింజ పాలుపోసుకునే దశలో పిచికారీ చేయకూడదని, అవసరమైతే పురుగుమందులు ఎరువులు వాడాలని వ్యవసాయశాఖ ఏడీ ఈదా అనిలకుమారి అన్నారు. నరసాపురం మండలంలోని కొత్త నవరసపురం గ్రామంలో గురువారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో వరి పంటలో వినియోగించాల్సిన యాజమాన్యాన్ని గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ కె.రాజశేఖర్ మాట్లాడుతూ సార్వా సాగును ఒబ్బిడి చేసుకున్న రైతులు వెంటనే దాళ్వా సాగుకు సిద్ధం కావాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి మిల్లుకు ధాన్యాన్ని తీసుకెళ్లే వాహనం తప్పని సరిగా జీపీఎస్ ట్రాకర్ మెషీన్‌ను ఏర్పాటు చేసుకుని రైతు భరోసా కేంద్రం వద్ద రిజిస్టరు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాబ్ ఏఓ సత్యానందం, రైతులు ఈదా బాబూరావు, ఇస్రాయెలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు

పెనుగొండ: ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ఏర్పాటును గురువారం ప్రారంభించినట్లు వ్యవసాయధికారి పి.స్పందన తెలిపారు. గురువారం పెనుగొండ ఏఎంసీలో వాహనాలకు జీపీఎస్ ఏర్పాటును పర్యవేక్షించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ వాహనానికి జీపీఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం 50 వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చినట్లు తెలిపారు.

నేడు పూలపల్లిలో కార్యకర్తల సమావేశం

పాలకొల్లు అర్బన్: మండలంలోని పూలపల్లి అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు వైఎస్సార్ సీపీ మండల కార్యకర్తల సమావేశం జరగనుందని పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ నెల 8న పాలకొల్లు నిర్వహించే సామాజిక సాధికారిక బస్సు యాత్రపై కార్యాచరణ నిర్ణయించనున్నట్లు తెలిపారు.

5 నుంచి రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు

భీమవరం అర్బన్: మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ వర్ధనపు కాంతరాజు, కన్వీనర్ తోకల కాంతరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలోకి పథకాలు తీసుకెళ్లాలి


పెనుగొండ మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

పెనుగొండ: రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించి అమలు చేయాలని ఎమ్మెల్సీ వంక రవీంద్ర నాథ్ అన్నారు. గురువారం పెనుగొండ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతీ పథకం క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలైతే ఎందరికో లబ్ధి చేకూరుతుందన్నారు. దీనికి పూర్తిగా బాధ్యత అధికారులదేనన్నారు. ముఖ్యంగా వైఎస్సార్ బీమా, పశువుల భీమా, విశ్వకర్మ యోజన, ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక ద్వారా రుణాలు వంటి పథకాల్లో లబ్ధిదారులకు ఎక్కువ మందిని చేర్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీనికి ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. ప్రతీ పథకం అమలులోనూ స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లల్లో జాగ్రత్తలు అవసరం

ధాన్యం కొనుగోళ్లల్లో రైతులకు అండగా నిలిచేలా అధికారులు సహకరించాలని ఎంపీటీసీలు విజ్ఞప్తి చేశారు. గతంలో తేమ శాతం పేరుతో రైసుమిల్లర్లు చాలా ఇబ్బందులు పాల్జేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగానే సమస్యలు పరిష్కరించి ధాన్యం కొనుగోళ్లు చేయాలని కోరారు. టార్పాలిన్‌లు అందుబాటులోకి తేవాలన్నారు.

విద్యుత్ శాఖపై ఆగ్రహం

విద్యుత్ శాఖాధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. దొంగరావిపాలెంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు రూ.60 వేలు చెల్లించి ఏళ్లు దాటుతున్నా వేయలేదని ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్సీ వంక రవీంద్ర సత్వరం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

రూ.5.50 కోట్లతో జలజీవన్

మండలంలో రూ.5.50 కోట్లతో జలజీవన్ పనులు ప్రారంభించనున్నట్లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారి మిరియాల శ్రీనివాస్ తెలిపారు. రూ.2.16 కోట్లుతో డ్రయిన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతోనూ నిర్మాణాలు జరుపుతున్నట్లు తెలిపారు.

గడపగడపకూ నిధులతో

గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో మండలంలో 20 సచివాలయాల పరిధిలో 94 పనులు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ ఎస్ ఏడుకొండలు తెలిపారు. దీంతో పాటు నాడు నేడులో 32 స్కూళ్లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 96 అదనపు తరగతి గతులు నిర్మాణాలు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీనివాస్, తహసీల్దారు ఎన్.గురుమూర్తి రెడ్డి, ఎంపీడీఓ ఎస్ శ్రీనివాసదొర తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Sri BHUSARAPU JAYA PRAKASH,

MRS. SHRIRAM FINANCE LTD.

SCHEDULE

ITEM NO. 1:

ITEM NO. 2:

ITEM NO. 3:

M. RAVI RAM

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్

9010223729 (ఆచంట)

9010201609 (నరసాపురం)

9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com